ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం | 4 | జూన్ | 2025 | పేజీలు: 4

## మూడు బిన్లతో చెత్త డబ్బాల ఏర్పాటు



రామకృష్ణాపూర్, జూన్ 3, ( ప్రజాజ్యోతి): క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో వాణిజ్య, నివాస ప్రాంతాల్లో 30 (మూడు బిన్లతో కూడిన డబ్బాలు) ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ జి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రజలు తమ ఇంటిలోని తడి, పొడి, హానికరమైన చెత్తను స్వచ్ఛ ఆటోలకి ఇవ్వవాలని, స్వచ్ఛ ఆటోలు రానియెడల తమ ఇంటి పరిసరాలలో ఏర్పాటుచేసిన త్రీ బిన్స్ (తడి,పొడి, హానికరమైన చెత్త) డబ్బాలలో వేరుచేసి వేయాలని అన్నారు. పట్టణ పరిశుభ్రతను, పట్టణ ప్రజల ఆరోగ్యమును దృష్టిలో ఉంచుకొని చెత్త డబ్బాల ఏర్పాటుకు నిర్ణయించారని, ఎవరైనా చెత్త బయట వేసిన వారికి భారీ జరిమానా విధించి చట్టబద్ధమైన చర్యలు తీసుకోబడునని తెలిపారు.

## సింగరేణి భవిష్యత్‌కు
# బంగారు బాటలు వేద్దాం

### అన్ని ఏరియాల్లోనూ నూతన గనుల సాధనకు ముమ్మర ప్రయత్నాలు
### కంపెనీ అభివృద్ధికి ప్రతీ ఏరియా జీఎం ప్రణాళికలు సిద్ధం చేయాలి
### ఉత్పత్తి, నాణ్యత, బొగ్గు రవాణాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
### ఉద్యోగుల, అధికారుల పని గంటలపై, క్రమశిక్షణపై శ్రద్ధ వహించాలి
### సింగరేణి చైర్మన్,ఎండీ ఎన్.బలరామ్



**రామకృష్ణాపూర్, జూన్ 3, ( ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థలోని 12 ఏరియాల ప్రస్తుత గనుల పరిస్థితి, భవిష్యత్ లో చేపట్టబోయే గనుల సాధనకు అవలంబించాల్సిన కార్యాచరణపై సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లి సమీక్షలు నిర్వహిస్తూ అధికారులు, ఉద్యోగులకు కర్తవ్య బోధచేస్తున్నారు. ఇందులో భాగంగా సంస్థ ప్రధాన కార్యాలయమైన కొత్తగూడెంలోనే ఉంటూ ఉద్యోగులందరినీ కలుస్తూ వారిలో స్ఫూర్తి నింపుతున్నారు. ఇటీవల కంపెనీలోని మేనేజర్ స్థాయి అధికారులతో, అలాగే కంపెనీలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ లైసన్ అధికారులతో, ఉద్యోగ సంఘాల నాయకులతో మాట్లాడిన సీఎండీ... మంగళవారం ఏరియా జీఎంలతో ఎప్పుడూ లేని విధంగా ఒక్కొక్కరితో ప్రత్యక్షంగా సమీక్ష నిర్వహించి భవిష్యత్ పై దిశా నిర్దేశం చేశారు. ఏరియా జీఎంలతో తొలిసారిగా సుదీర్ఘంగా 10 గంటల పాటు ప్రత్యక్ష సమీక్ష నిర్వహించారు. కంపెనీ విస్తరణపై అలాగే కంపెనీ ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారంలో ఏరియా జీఎంలు పోషించాల్సిన పాత్రను కూలంకశంగా వివరించారు. ఆయా ఏరియాల్లో ఉన్న సమస్యలు, వాటికి సంబంధించిన పరిష్కారాలను సూచిస్తూ సమీక్షను కొనసాగించారు. ఈ సందర్భంగా ఉత్పత్తి సాధనలో కీలకమైన ఓవర్ బర్డెన్ తొలగింపులోనూ ఎదురయ్యే సమస్యలను తొలగించేందుకు సంబంధిత కాంట్రాక్టర్లతోనూ అప్పటికప్పుడే మాట్లాడి వారి ఇబ్బందులను తొలగించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఏరియాల్లో బొగ్గు ఉత్పత్తితో పాటు రవాణాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, బొగ్గు నాణ్యత, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని స్పష్టం చేశారు. పనుల్లో సమర్థత ప్రదర్శించని వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే నూతన గనులు లేకపోతే ఇల్లందు, మణుగూరు, బెల్లంపల్లి తదితర ఏరియాల భవిష్యత్ ఉండదని, ఈ నేపథ్యంలో నూతన గనుల కోసం కూడా ప్రయత్నాలు సాగించాలన్నారు. ముఖ్యంగా అటవీ అనుమతుల సాధనలో ఎలాంటి జాప్యం ..మిగతా 2లో

## పెంబి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో
# ఖానాపూర్ శాసన సభ్యులు
### వెడ్మ బొజ్జు పటేల్ ముఖా ముఖి సమావేశం



**ఖానాపూర్ జూన్ 3 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ నియోజకవర్గం లోని పెంబి మండలంలోగల ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరిశీలకులు ఎండి అవేజ్ చంద్రశేఖర్ గౌడ్ తో పాటు ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి గ్రామ పంచాయతీల అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడుతూ ఇప్పటికే మీకు హామీ ఇచ్చిన కార్యక్రమాలు దాదాపుగా పూర్తి చేయడం జరిగింది అలాగే ఇంకా మిగిలి ఉన్న మీ గ్రామాభివృద్ధి కార్యక్రమాలు కూడా నా దృష్టికి తీసుకురావాలని, ఆ పనులను కూడా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే బోజో పటేల్ హామీ ఇచ్చారు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న నిర్ణయాలు, పథకాలు సోషల్ మీడియా ద్వారా ప్రజలలోకి తీసుకెళ్లే బాధ్యత – అర్హులైన కార్యకర్తలదన్నారు ప్రజా ప్రతినిధులుగా తీర్చిదిద్దే బాధ్యత తమ దని అన్నారు ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా, పార్టీలకు అతీతంగా పని చేసి మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ప్రతి కార్యకర్తకు, ప్రజలందరికీ అందుబాటులో ఉండి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూస్తానని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు , స్వప్నల్ రెడ్డి, ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగెలభూషణ్ మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరు లు పాల్గొన్నారు.

# రెవెన్యూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లాలో నేటి నుండి ప్రారంభమైన మూడవ విడత రెవెన్యూ సదస్సులు
### భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి నూతన రెవెన్యూ చట్టం
### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 3, (ప్రజా జ్యోత)** భూ సమస్యలు ఉన్న రైతులు ప్రజలు, రెవెన్యూ, గ్రామ సభ లను సద్వినియోగం సుకోవాల ని ఎక్కడ రాజేశ్వర్ అన్నారు. మంగళవారం నేర డి గొండ మండలం అరెపల్లి, ఇచ్చోడ మండలం ఆడేగాం కే లలో భూ భారతి రెవెన్యూ సద స్సులలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా కారి రాజర్షి షా, అదనపు కలె క్టర్ శ్యామలాదేవి తో కలసి ద రఖాస్తులను పరిశీలించారు. తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవే శపెట్టిన నూతన భూ భారతి రెవెన్యూ చట్టం -2025, రెవె న్యూ గ్రామసభలు ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 3 వ తేదీ నుండి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వ హించి భూ సమస్యలు ఉన్న రైతుల వద్ద నుండి దరఖాస్తు లు స్వీకరించడం కోసం ఈ సదస్సులను ప్రభుత్వ ఆదేశా ల ప్రకారం ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ గ్రామస్తుల కు వివరించారు. రాష్ట్ర వ్యా ప్తంగా పైలెట్ ప్రాజెక్టులో భాగం గా జిల్లాలో భోరజ్ మండలం లో, ..మిగతా 2లో





## బిఎంఎస్ నిధులు ఎందుకు ఉపయోగించుకోలేదు

**మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్**

**లక్ష్మణ చాంద, జూన్ 3 (ప్రజా జ్యోతి)** బి ఎం ఎస్ నిధులు ఎందుకు సద్వినియోగ పరచుకోలేదని తాజా మాజీ జెడ్పిటిసి సభ్యులు ఓస రాజేశ్వర్ అన్నారు. నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, వారి అధికారులు ఏమి చేస్తున్నట్లనీ ప్రశ్నించారు. అవగాహన లోపంతో మండల అభివృద్ధి కుంటు పడిందని ఎద్దేవా చేశారు. ఇకనైనా ఎమ్మెల్యే శ్రద్ధ తీసు కోవాలని అన్నారు. మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు నిధులు తెస్తే ప్రస్తుత ఎమ్మెల్యే నిధులను వెనక్కి పంపించారని అన్నారు. స్థానిక మండల నాయకులు ఇప్పటికైనా ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి నిధులు తీసుకురావాలని ఓస రాజేశ్వర్ డిమాండ్ చేశారు.

## విద్యార్థుల విజ్ఞానానికి వార్తాపత్రికలు

**పీఎం శ్రీ పాఠశాలలకు ప్రత్యేక నిధులు**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్3 , ( ప్రజాజ్యోతి ).** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంపొందించడానికి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి వివిధ వార్త పత్రికల కోసం ప్రత్యేక నిధులను కేటాయించింది. జిల్లాలో పి ఎం శ్రీ పాఠశాలల కింద ఏంపికైన 20 పాఠశాలలకు ఈ నిధులు విడుదల చేస్తూ ఎల్ ఆర్ నంబరు 6710 ఉత్తర్వులు జారీ చేశారు . తెలుగు వార్త పత్రిక కోసం నెలకు 250, హిందీ 250,ఆంగ్ల వార్త పత్రిక కోసం 200 ,తెలుగు ,హిందీ ,ఇంగ్లీష్ బాషల మ్యాగజైన్ ల కోసం నెలకు 100 రూపాయల చొప్పున విద్యాసంవత్సరానికి పాఠశాలకు 10,000 వేలు విడుదల చేశారు. ఈ నిధులతో వివిధ వార్తా పత్రికలు విద్యార్థులకు చేరువ కానున్నాయి.

## రెవెన్యూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**

ఇప్పటికే రెవెన్యూ సదస్సు లు, నిర్వహించి దరఖాస్తులు స్వీ కరించడం జరిగిందని అన్నారు. ఈ సారి రెండు బృం దాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి ఉదయం 9 నుండి 4 వరకు రెవెన్యూ సద స్సులు నిర్వహిస్తున్నామని, ఇప్పటికే స్థానిక తహసీల్దారు లు పూర్తిస్థాయిలో సంబంధిత రెవెన్యూ గ్రామాలలో ప్రచారం నిర్వహించి టామ్ టామ్ ద్వా రా ప్రజలకు సమాచారం అం దించడం జరిగిందన్నారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం రెవెన్యూ గ్రామ సభలను ప క్కాగా నిర్వహించాలని, దర ఖాస్తు దారులకు ముందస్తు ఫారాలను ఇవ్వాలని వారి యొక్క దరఖాస్తులను పరిశీ లించి స్వీకరించాలన్నారు, సదస్సులలో ప్రత్యేక హెల్ప్ డేస్కులను ఏర్పాటు చేయ డం జరిగిందని వాటి ద్వారా దరఖాస్తు దారులకు తగు సూచనలు చేస్తూ దరఖాస్తు లను పూరించుటకు సహక రించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతీ రోజు వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు, ప్రజలకు అనువైన ప్రదేశాలు గ్రామపంచాయతీ, రైతు వేదికలు, తదితర ప్రదేశాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలతో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పక్కా ప్రణాళికతో సదస్సులు నిర్వహిస్తూ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండేవిధంగా అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సదస్సులో భూమికి సంబంధించిన సమస్యలను ఏమైన ఉంటే పరిష్కరించుకోవాలని, అధికారులు మీ గ్రామాలకు వచ్చి సమస్యలను పరిష్కరిస్తారని, గ్రామ ప్రజలు వెంటనే అక్కడికక్కడే తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చునని , అధికారులు గ్రామాల్లో ఉదయం 9.00 నుండి సాయంత్రం 4.00 గంటల వరకు మీ గ్రామాల్లోనే ఉంటారు గనుక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని 0ఎర్కొన్నారు ఈ సదస్సులో నేరడిగొండ, ఇచ్చోడ మండలాల తహసీల్దార్లు, కలిమ్ సత్యనారాయణ, పంచాయితి సెక్రటరి, ఆపరేటర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు .

# సింగరేణి భవిష్యత్‌కు బంగారు బాటలు వేద్దాం

**మొదటి పేజీ తరువాయి...**

జరగకూడదన్నారు. భూ గర్భ గనుల్లోనూ నష్టాల నివారణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కంపెనీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శాంతిఖని, అడ్రియాలా లాంగ్ వాల్ ప్రాజెక్టులో నష్టాల నివారణకు ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉద్యోగులు యంత్రాలతో షిఫ్ట్ లో పూర్తి పనిగంటలు పనిచేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండే వారిని అవసరమైతే తొలగించాలని కూడా ఆయన ఆదేశించారు. గైర్హాజరు శాతాన్ని గణనీయంగా



తగ్గించాలని, ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని కూడా ఆయన సూచించారు. నైనీ లో బొగ్గు ఉత్పత్తి పైనా ఈ సందర్భంగా సమీక్షించారు. బొగ్గు రవాణాను సాఫీగా చేయాలన్నారు. నాణ్యత పెంపుదల చర్యలో భాగంగా సత్తుపల్లి వద్ద ఒక కోల్ వాషెరీ ఏర్పాటుకు గల అవకాశాలను కూడా పరిశీలించాలని కోరారు. కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ పర్సనల్ కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ యస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ సి.పి.పి. ఎ.మనోహర్, ఏరియాల జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

**రామకృష్ణాపూర్, జూన్ 3, ( ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆల్ఫాన్సా కన్వెంట్ హైస్కూల్లో సమీక్ష ఆర్ట్స్ అకాడమీ వారిచే నిర్వహించబడుతున్న సమ్మర్ క్యాంప్ శిక్షణ శిబిరం ముగింపు సమావేశాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ ఎస్సై జి రాజశేఖర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో అందరిలో ముందుంటేనే గుర్తింపు ఉంటుందని, వేసవి సెలవుల్లో విద్యార్థులు అదనపు నైపుణ్యం సంపాదించడంపై దృష్టిసారిస్తే జీవితంలో రాణించవచ్చని అన్నారు. సమ్మర్ క్యాంపు లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న వారి తల్లిదండ్రులను, గురువులను, అకాడమీ చైర్ పర్సన్, అకాడమీ డైరెక్టర్ ను ఎస్సై అభినందించారు. అనంతరం సమీక్షా ఆర్ట్స్ అకాడమీ చైర్ పర్సన్ ఎర్రవెల్లి మెర్సీరాణి మాట్లాడుతూ, ఆల్ఫాన్సా కాన్వెంట్ హై స్కూల్ నందు సమ్మర్ క్లాస్ ప్రారంభించి 31 రోజులు విజయవంతం కావటం జరిగిందని, ఈ శిక్షణ శిబిరం సుమారు 70 మంది విద్యార్థులతో 31 రోజులు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ శిబిరంలో విద్యార్థులు కొత్త నైపుణ్యాలను



నేర్చుకున్నారని, మిగతా పిల్లలతో సంతోషంగా కలిసిపోవడం ఒంటరితనం నుండి బయటపడడం వంటివి నేర్చుకున్నారని అన్నారు. ఈ శిబిరంలో 15 డిపార్ట్మెంట్స్ సుమారు 70 మంది బాల బాలికలు వేసవి శిక్షణ శిబిరాల్లో ఉత్సాహంగా పాల్గొని సంతోషం వ్యక్తం చేసారని తెలిపారు.మానసిక ఉల్లాసానికి దృఢత్వానికి నిష్ణాత్తులైన కోచ్ లను నియమించి శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు.15 డిపార్ట్మెంట్స్ విజయవంతం కావటానికి సహకరించిన గురువులకు, పిల్లల పేరెంట్స్, ఆల్ఫా కాన్వెంట్ హై స్కూల్ కరెస్పాండెంట్ సిస్టర్ శీన, హెడ్ మినిస్టర్ సిస్టర్ బ్లేస్సి, సిస్టర్ శశి ఫాల్, సిస్టర్ టెన్సి, మీడియా మిత్రులకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు 31 రోజుల్లో నేర్చుకున్న స్కిల్స్ ప్రదర్శించి వారి ప్రతిభను కనబరిచారు.వారు ప్రదర్శించిన స్కిల్స్ పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా, మెడల్స్, మెమొంటోస్, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ రెండవ ఎస్సై లలిత, ఏఎస్ఐ వెంకన్న, కూచిపూడి మాస్టర్ డాక్టర్ ఎండి మోహినుద్దీన్, కరాటే మాస్టర్ చైతన్య, యోగ మాస్టర్ ఎమ్మెస్సీ గర్మిళ్ల శ్రీనివాస్ రెడ్డి, షిరిడి సాయిబాబా నాటక కళామండలి ఫౌండర్ మాలకొండయ్య, కర్రసామ్ మాస్టర్ రాహుల్, మార్షల్ ఆర్ట్ మాస్టర్ భారతి, వెస్టన్ బ్రేక్ మాస్టర్ దుర్గా స్వామి, మాక్స్ కేర్ హాస్పిటల్ డాక్టర్ నాగరాజు, రాఘవేంద్ర పిల్లల హాస్పిటల్ డాక్టర్ సతీష్ కుమార్, వసుధ హాస్పిటల్ డైరెక్టర్ ప్రశాంత్, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ లక్ష్యం

**రామకృష్ణాపూర్, జూన్ 3, ( ప్రజాజ్యోతి):** ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసి, పేదల పక్షాన నిలబడే పార్టీ సీపీఐ అని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ లు అన్నారు.ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణంలోని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 1న పట్టణంలో మూడవ మహాసభలు నిర్వహించడం జరిగిందని ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ 100 సంవత్సరాల పార్టీ ప్రస్థానం సాధించిన హక్కులను వివరిస్తూ దేశ రాజకీయాల గురించి మాట్లాడడం జరిగిందని తెలిపారు.అనంతరం 80 మంది ప్రజాప్రతినిధులతో ప్రజాప్రతినిధుల సమావేశం నిర్వహించి 45 మంది పట్టణ కౌన్సిల్, 17 మంది సభ్యులతో కార్యవర్గం ఎన్నిక చేసి పట్టణ కార్యదర్శిగా మిట్టపల్లి శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని పేర్కొన్నారు. అనంతరం మహాసభలో చేసిన తీర్మానాలను జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ప్రకటించడం జరిగింది. క్యాతనపల్లి మున్సిపాలిటీలో స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని, ప్రైమరీ హెల్త్ సెంటర్లో సిబ్బందిని నియమించాలని, డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం గతంలో కొనుగోలు చేసిన ప్రభుత్వ భూమిని నిరుపేదలకు 200 గజాల చొప్పున ఇవ్వాలన్నారు. అన్ని వార్డులో సిసి రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని, ఫ్లైఓవర్ బ్రిడ్జ్ పై స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు




చేయాలన్నారు. సింగరేణి టాగూర్ మైదానంను అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్, జిమ్ ను ఏర్పాటు చేయాలని, రిటైర్డ్ కార్మికులకు సింగరేణి క్వార్టర్స్ ఇవ్వాలని, నాగపూర్ ప్యాసింజర్ రవీంద్ర ఖని రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ ఇవ్వాలన్నారు. గ్రామాలకు సంబంధించి అన్ని వార్డుల్లో క్రీడ మైదానాలు ఏర్పాటు చేయాలని, 76 జీవోలో ఆగిన ఇండ్లకు ఇండ్ల పట్టాలు అందించాలని, ఆసరా పెన్షన్లు బ్యాంకు ద్వారా అందించాలని, గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని, రామకృష్ణాపూర్ పట్టణం నుండి మంచిర్యాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. పట్టణంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని, గద్దరాడి భగత్ సింగ్ నగర్ ఏరియాలో ఉన్న హై టెన్షన్ వైర్లు తొలగించాలని, సింగరేణి యాజమాన్యం అండర్ గ్రౌండ్ మైన్స్ తీసుకోవచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి పార్టీ కృషి చేస్తుందని అన్నారు. అనంతరం సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శిగా ఎన్నికైన మిట్టపల్లి శ్రీనివాస్ ను పట్టణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం మిట్టపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి, పట్టణ కౌన్సిల్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మహాసభల విజయవంతానికి కృషిచేసిన పార్టీ శ్రేణులకు ఆర్థికంగా సహకరించిన పుర ప్రముఖులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకాయల లింగయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వనం సత్యనారాయణ, మిట్టపల్లి పౌల్, నక్క వెంకటస్వామి, కాదండి సాంబయ్య, ఎగుడ మొండి, మాదాస్ శంకర్, మారపల్లి రవి, బోయబోతుల కొమురయ్య, గురువయ్య, కె దేవానంద్, మురళి, కౌడగాని సాంబయ్య, మామిడి గోపి, చీర్ల ముకుంద రెడ్డి, గంగదారి మల్లయ్య, మోతే రాజలింగు, పొతర్ల రాములు, ఈరవేని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




# రెగ్యులర్ అధికారం నియమించాలి

## విద్యా సంవత్సరం ప్రారంభం కి ముందే రెగ్యులర్ జిల్లా విద్యాశాఖ అధికారిని నియమించాలి

## విద్యాశాఖ అధికారిని నియమించకపోతే జిల్లా కలెక్టరేట్ ను ముట్టడిస్తాం

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి జూన్ 03( ప్రజా జ్యోతి)** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో వివిధ ప్రభుత్వ శాఖలలో రెగ్యులర్ అధికారులు లేక అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది ముఖ్యంగా జిల్లా విద్యాశాఖ అధికారి ( డి ఈ ఓ )మైనార్టీ గురుకుల జిల్లా అధికారి,( డిఎండబ్ల్యూఓ )జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి,(డి బి సి డబ్ల్యూ ఓ )జిల్లా ఉపాధి కల్పనాధికారి జిల్లా క్రీడా అధికారి(డి ఎస్ ఓ )జిల్లా ఇంటర్మీడియట్ అధికారి(డి ఐ ఇ ఓ ) ఇలా అనేకంగా జిల్లా పోస్టులు ఖాళీలు ఉన్నాయి, అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అందరు కూడా ఇన్చార్జిలతో కొనసాగుతున్నారు, దీని ద్వారా జిల్లా యంత్రాంగం ఇంచార్జ్ పాలన ఉండడం ద్వారా ఆ శాఖలలో కావలసిన పనులు జరగడం లేదు, ముఖ్యంగా జిల్లా విద్యాశాఖ అధికారి మంచిర్యాల జిల్లా నుంచి ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్నారు, విద్యార్థుల పట్ల పర్యవేక్షణ చేయడానికి అధికారి లేకపోవడంతో జిల్లాల విద్యా వ్యవస్థ గాడి తప్పుతుంది, ఇంకా కొన్ని శాఖలలో ఇన్చార్జి వ్యవస్థ ఉండడం ద్వారా ఆ ప్రభుత్వ శాఖ కుంట్టుబడిపోతుంది, అందుకని జిల్లా ఇన్చార్జి మంత్రి గారు స్పందించి రెగ్యులర్ అధికారులని నియమించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాక్య డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది జిల్లా కలెక్టర్ గారు స్పందించి జిల్లా విద్యాశాఖ అధికారులు(డి ఇ ఓ) నియమించాలని లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను కలుపుకొని విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలియజేస్తున్నాం, అందుకని వివిధ శాఖల్లో ఇన్చార్జి గా కొనసాగుతున్న అధికారులని వారి యొక్క సొంత శాఖలను పంపించి రెగ్యులర్ అధికారులని నియమించాలని కోరుతున్నాము, ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకానంద్, గొడిసెల కార్తీక్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి శ్రావణి దుర్గం నిఖిల్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యురాలు కుందూరపు మంజుల తదితరులు పాల్గొన్నారు,

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

## మరో వ్యక్తికి గాయాలు



**బెల్లంపల్లి, జూన్ 03(ప్రజాజ్యోతి)** తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై మంగళవారం సాయంత్రం పెగడపల్లి సమీపంలోని పత్తి జిన్నింగ్ మిల్లు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో భూక్య సురేష్ ట్రాక్టర్ డ్రైవర్ అక్కడికక్కడే మృతుని పేరు రాజేష్ తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం బెల్లంపల్లి నుండి ఆసిఫాబాద్ కు వెళ్తున్న ట్రాక్టర్ వెనుక నుండి వస్తున్న లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ సురేష్ అక్కడికక్కడే మృతి చెందగా ప్రక్కన ఉన్న రాజు అనే వ్యక్తికి గాయాలు కాగా చికిత్స కోసం బెల్లంపల్లి ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. మృతి చెందిన సురేష్ సోమ గూడెం గ్రామానికి చెందిన వ్యక్తి కాగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు

# గోలేటి ఓపెన్ కాస్ట్‌లో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు 60 లక్షల నష్టపరిహారము కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం ఇవ్వాలి

## కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి. ఎమ్మెల్సీ కోదండరాంల గారికి రైతుల విజ్ఞప్తి



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి జూన్ 03( ప్రజా జ్యోతి )** కొముురం భీం జిల్లాలోని రెబ్బన మండలం గోలేటి ఓపెన్ కాస్ట్ లో భూములు ఇండ్లు కోల్పోతున్న గోలేటి సోనాపూర్ రైతులు రాష్ట్ర రాజధాని హైదరాబాదులో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి శ్రీ జి కిషన్ రెడ్డి. ఎమ్మెల్సీ కోదండరామ్ గారిని కలిసి రైతులు మొర పెట్టుకోవడం జరిగింది గోలేటి ఓపెన్ కాస్ట్ భూములకు సింగరేణి యాజమాన్యం ఎకరాకు 60 లక్షల రూపాయల నష్టపరిహారంతోపాటు సింగరేణిలో శాశ్వత ఉద్యోగం ఇవ్వాలని, సింగరేణి యాజమాన్యం ఓపెన్ కాస్ట్ పేరుతో భూమి తీసుకుంటున్న రైతులకు ఎకరాకు భూ భారతి ప్రకారం మార్కెట్లో ఎకరాకు రూ.20లక్షలు కంటే ఎక్కడా తక్కువ లేదని గోలేటి లో రిజిస్ట్రేషన్ వేల్యూషన్ విలువ మినిమం 20 లక్షల వరకు ఉందని దానికి సింగరేణి యాజమాన్యం రెండు రెట్లు అనగా 60 లక్షలు చెల్లించాల్సి ఉన్నప్పటికీ తక్కువగా అనగా రూ.2,25,000/- లుగా భూమి విలువ చూపించి రేటు కట్టి మేము అదనంగా రెండు రెట్లు అనగా రూ.7,56,000/-లు అధికంగా ఇస్తున్నామని చెప్పి అవార్డు ప్రకటించి రైతులను మోసం చేశారు. కానీ బయట మార్కెట్లో ఒక గుంట భూమి, ఎకరానికి రూ.20లక్షలు ఉన్నది. కానీ సింగరేణి, రైతులకు ఎకరాకు రూ.7.56 లక్షలు ప్రకటించి రైతులను తీవ్ర నష్టానికి గురి చేసి మోసం చేస్తున్నారని, సింగరేణి యాజమాన్యం కొంతమంది బ్రోకర్లను నియమించకొని భూమి కొలతలలో హెచ్చుతగ్గులు సృష్టించి కాస్తు, పట్టాదారు, అటవీ భూమి పేరుతో దళిత, గిరిజన, బిసి వర్గాలు భూమి సాగు చేస్తున్నా రైతుల మధ్య గొడవలు సృష్టిస్తున్నారు. కావున మీరు మార్కెట్ విలువ రూ.20లక్షలు ఉన్నందున నష్టపరిహారం రెండు రెట్లు చొప్పున ఎకరానికి 60 లక్షలు ఇచ్చి కుటుంబంలో ఒకరికి సింగరేణిలో శాశ్వత ఉద్యోగం ఇవ్వాలని లేనిపక్షంలో వారు రోడ్డు మీద పడే అవకాశం ఉందని రైతులకు తగు న్యాయం చేయాలని లేనిపక్షంలో సింగరేణి భూములు ఇచ్చే ప్రసక్తే లేదని రైతులు విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ సోనాపూర్ గ్రామ పటేల్ కొమరం దొంది రావు. సిడం తిరుపతి . అరిగెల మధుకర్ గౌడ్. కొముురం భగవంతురావు కమ్మరి సదయ్య. కొమరం అనంతరావు సీడం నవీన్ పెంద్రం లక్ష్మణ్. భుజంగరావు. తిరుపతి. సాగర్. శంకర్. రమేష్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టండి

## అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్




**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్3 ,( ప్రజాజ్యోతి ).** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌లు నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజారోగ్య పరిరక్షణలో నిమగ్నమైన ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని, బాధ్యతల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదన్నారు. మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రాధాన్యత గల ప్రాంతాల్లో డ్రెయిన్‌లు పూర్తిగా శుభ్రపరచాలని, నీటి నిల్వలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. శానిటేషన్ కార్యక్రమాల్లో పాల్గొనే కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని, పని ప్రమాణానికి అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. మలేరియా దోమల నియంత్రణకు ఆయిల్ బాల్స్ స్ప్రే చేయాలనీ ఆదేశించారు.గ్రామ, వార్డు వలంటీర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల ద్వారా ప్రజల్లో శుభ్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే పాఠశాలలు, హాస్టళ్లు, ఆంగన్‌వాడీ కేంద్రాల పునః ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లు, బడి బాట కార్యక్రమం, చిన్న మరమ్మత్తులు, యూనిఫాం కుట్టింపు, పాఠ్యపుస్తకాల పంపిణీ వంటి అంశాలపై మండలాల వారీగా చర్చించారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కల నాటేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు అదనపు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు ఈ సమావేశంలో జడ్పీ సిఈఓ గోవింద్, పి డి డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, డి పి ఓ శ్రీనివాస్, డి ఈ ఓ రామారావు, సంక్షేమ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రైతుల కోసమే నాణ్యమైన విత్తనాలు

## వ్యవసాయ అధికారి సుష్మ

**బెల్లంపల్లి, జూన్ 03 (ప్రజాజ్యోతి)** మంచిర్యాల్ జిల్లా: బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలం లో రైతు వేదిక కొత్తపల్లి నందు రైతులకు నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే కార్యక్రమం లో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విత్తనాల కిట్లను (వరి, పెసర) విత్తనాలను ప్రతి రెవెన్యూ గ్రామానికి ముగ్గురు రైతుల చొప్పున అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈసా , రవీందర్ రెడ్డి , సిరంగి. శంకర్ , సాలిగామ .బానయ్య , వ్యవసాయ అధికారిని సుష్మ, వ్యవసాయ విస్తరణ అధికారులు శంకర్, ధనలక్ష్మి, వసుధ, మరియు రైతులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి అవార్డు గ్రహీత సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్‌ను సన్మానించిన ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం

**ఖానాపూర్ జూన్ 3 (ప్రజాజ్యోతి)** నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం లోని కడం మండల కేంద్రంల నచ్చన్ ఎలాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్ శకుంతలకు ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 10 12 లో ప్రభుత్వ గురుకులంలోని రాష్ట్రస్థాయి లో ప్రథమ ర్యాంకులు సంపాదించిన సందర్భంగా అవార్డు పొందారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శకుంతలను మంగళవారం ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ పక్షాన ఘనంగా సన్మానించారు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడుభూక్యా రాజేష్ నాయక్ ఎస్సీ ఎస్టీ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి కిషన్ నాయక్ ఉపాధ్యాయ సంఘం నేతలు ఇందూరు నేత, బీర చిన్నయ్య, రాజేశ్వర్ మండల తాయి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయినీలు తదితరులు పాల్గొన్నారు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సంపాదించడం సాంఘిక సంక్షేమ లచ్చ న్న ఎ ల్లాపూర్ గురుకుల పాఠశాల దక్కడం గర్వకారమని పలువురన్నారు






## రాష్ట్ర అవతరణ వేడుకల్లో అపశృతి

**జెండాదించడం మరిచిన ఏఈఓ శివరంజని**

**ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు**

**ప్రజాజ్యోతి జూన్ 03(చెన్నూరు)** జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చెన్నూరు మండలం సోమనపల్లి గ్రామంలోని రైతు వేదిక వద్ద జరిగిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం వివాదాలకు దారి తీసింది. అసిస్టెంట్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ శివరంజని, స్థానిక రాజకీయ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అయితే, భారత జాతీయ జెండా నియమావళి ప్రకారం సాయంత్రం సూర్యాస్తమయానికి ముందే జెండాను దించాలి. కానీ జూన్ 3 సాయంత్రం వరకు కూడా జెండాను దించకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్య దేశ జాతీయ జెండాను అవమానించడమేనని గ్రామస్తులు మండిపడుతున్నారు. జాతీయ జెండా పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏఈఓ శివరంజనితో పాటు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజకీయ నాయకులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సోమనపల్లి గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. జాతీయ గౌరవానికి భంగం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

## భాదితుడికి అంబేద్కర్ సంఘ ఆర్థిక సాయం



**ప్రజాజ్యోతి జూన్ 03(చెన్నూరు)** చెన్నూరు పట్టణంలోని నిరుపేద కుటుంబానికి చెందిన రాసపాక శంకర్ కు ప్రమాదవ శాత్తు తలకు తీవ్ర గాయమై కరీంనగర్ లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స గా విషయం తెలిసిన అంబేద్కర్ సంఘ నాయకులు తగరం చిరంజీవి, చెన్నూరు రాజేష్ 10వేల రూపాయల ఆర్థిక సాయాన్ని శంకర్ కుటుంబ సభ్యులకు అందించారు. దళితుడైన శంకర్ కుటుంబాన్ని ఆదుకోవడానికి ప్రతీ ఒక్కరూ ముందుకు వచ్చి తోచిన సాయం అందించి, శంకర్ ప్రాణాలు కాపాడి అతని కుటుంబానికి అండగా నిలవాలని చిరంజీవి కోరారు.

# తహసీల్దార్ కార్యాలయం ఎదుటే తప్పుడు దందా..




**- మూడున్నర ఎకరాల అనుమతితో రెండు వందల ప్లాట్ల వెంచర్**

**- మామూలుగా తీసుకుంటున్న అధికార యంత్రాంగం**

**ప్రజాజ్యోతి జూన్ 03(చెన్నూరు)** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుటే పట్టణానికి చెందిన అధికారపార్టీ నేత సీతారాం తోటలో నిర్వహిస్తున్న అక్రమ వెంచర్ వ్యవహారం ఆలస్యంగా వెలుగు చూసింది. పదేళ్ల క్రితం కేవలం మూడున్నర ఎకరాల్లోనే అనుమతి పొంది, ఏకంగా 16ఎకరాల అసైండ్, ప్రభుత్వ భూముల్లో వెంచర్ నిర్వహిస్తూ, అమాయక ప్రజలను మోసం చేస్తూ, అధికారుల సహకారంతోనే భారీ కుంభకోణానికి తెరలేపారు. కాంగ్రెస్ నేత కుటుంబ సభ్యుల పేరున పట్టణ శివారులోని 775/2, 775/3అ1, 775/3అ2, 775/3అ3లో గల అసైండ్ భూమితో పాటు సమీపంలో గల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి, సర్వే నెం 775, 775/1 గల 3.16ఎకరాల్లో ప్రభుత్వ అనుమతి పొంది ఏకంగా 215ప్లాట్లు ఏర్పాటు చేసి అమాయక ప్రజలకు విక్రాయించి, మూడున్నర ఎకరాల అనుమతి పత్రాలను వినియోగించి మంచిర్యాల సబ్ రిజిస్ట్రారు కార్యాలయ అధికారుల సహకారంతో దొడ్డి దారిన 215ప్లాట్ల రిజిస్ట్రేషన్లు నిర్వహించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫ్లాట్ల అమ్మకాలు పూర్తయినప్పటికీ అధికారపార్టీ నేత కుటుంబ సభ్యుల పేరున గల అసైండ్ భూములు నేటికీ వారి పేరునే ఉండగా, పదేళ్ల నుండి తేరగా ప్రభుత్వ పథకాల లబ్ది పొందుతూ, బ్యాంకు రుణాలు సైతం తీసుకుంటూ, అమాయక ప్రజలను మోసం చేసి నేడు కోట్లకు పడగలెత్తారని స్థానికంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. అసైండ్ భూముల్లో ఏర్పాటు చేసిన అట్టి వెంచర్లో ఇళ్ల అనుమతులు పొందడానికి ఫ్లాట్లు కొనుగోలు చేసిన వారు తీవ్ర అవస్థలు పడుతుండగా, కొందరు బడాబాబులు ఇళ్ల అనుమతులు ఇప్పిస్తామని మభ్యపెడుతూ భారీ వసూళ్లకు పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**అధికారుల చర్యలను అడ్డుకునేవారెవరో..**

అసైండ్ భూముల్లో అక్రమ వెంచరు నిర్వహించి, అమాయక ప్రజలను మోసం చేసిన అధికారపార్టీ నేతపై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టకుండా స్థానిక ఎమ్మెల్యే రక్షణ కల్పిస్తున్నట్లుగా ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. తహసీల్దార్ కార్యాలయం ఎదుట అధికారపార్టీ నేత నిర్వహించిన అక్రమ వెంచరు వ్యవహారంపై స్థానికంగా ఆరోపణలు వెల్లువెత్తగా వెంచరుపై చర్యలకు సంబంధిత అధికారులు స్థానిక రెవెన్యూ అధికారులను ఆదేశించినట్లు సమాచారం. వెంచరుపై చర్యలకు అధికారులు ఆదేశించి నెల రోజులు గడుస్తున్నప్పటికీ స్థానిక రెవెన్యూ అధికారులు వెంచరు నిర్వహణపై విచారణ చేపట్టకపోవడం స్థానికంగా అనుమానాలకు తావిస్తోంది. వెంచర్ నిర్వాహకుడు అధికారపార్టీకి చెందిన వ్యక్తి అయిన కారణంగానే స్థానిక ఎమ్మెల్యే అభయం ఇచ్చి, అధికారులు చర్యలు చేపట్టకుండా చేస్తున్నారని, భహిరంగ సభల్లో ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగించేది లేదని పేర్కొంటూనే, తెరచాటున సొంత పార్టీ నేతలను కాపాడుతున్నారా అనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సీతారాం తోటలో ఏర్పాటు చేసిన అక్రమ వెంచరుపై విచారణ చేపట్టి, అధికారపార్టీ నేత కుటుంబ సభ్యుల పేరున గల పట్టాలు రద్దు చేసి, వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



**అధికారులు నిద్రావస్థను వీడాలి - బడికెల మధునయ్య, సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు**

అక్రమ భూ దందాలు నిర్వహిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్న వారిపై అధికారులు చర్యలు చేపట్టాలి. అసైండ్ భూములను ఫ్లాట్లుగా ఏర్పాటు చేసి అమాయకులను మభ్య పెడుతూ భారీ మోసలకు పాల్పడుతున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహారించడం సబబు కాదు. గత కొద్ది రోజుల క్రితం పట్టణ శివారులోని సర్వే నెం 840లో గల ప్రభుత్వ స్థలాన్ని ఫ్లాట్ల రూపంలో అమాయక ప్రజలకు అమ్మి పట్టణానికి చెందిన కొందరు అక్రమార్కులు కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకోగా, ఫ్లాట్లు కొనుగోలు చేసిన అమాయకులు నిర్మించుకున్న ఇళ్లను తొలగించడంతో పాటు పలు ఇంటి నెంబర్లను తొలగించి చేతులు దులిపేసుకున్నారే తప్ప ప్రభుత్వ స్థలాన్ని అమ్మేసిన అక్రమార్కులపై చర్యలు చేపట్టకపోవడం సిగ్గుచేటు. ఇప్పటికైనా అధికారులు నిద్రావస్థను వీడి సీతారాం తోటలోని అసైండ్ భూమల్లో నిర్వహించిన అక్రమ వెంచరు నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.




## శానిటేషన్‌పై అవగాహన సదస్సు ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ అంజయ్య

**కాగజ్ నగర్ రూరల్: జూన్ 03 (ప్రజాజ్యోతి)** కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ పురపాలక సంఘం వార్డ్ నెంబర్ 4 సుభాష్ చంద్రబోస్ కాలనీలో మున్సిపల్ 100 రోజుల కార్యక్రమాన్ని తాజా మాజీ కౌన్సిలర్ వంగరి సాగరికి రవి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య మరియు శానిటేషన్ ఇన్స్పెక్టర్ శంకర్ లు ప్రారంభించారు అనంతరం 100 రోజుల పనుల్లో ఇంటింటికి చేత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా ఆ వార్డ్ లోని ప్రజలకు శానిటేషన్ పట్ల అవగాహన కల్పించారు. మరియు మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ కాగజ్ నగర్ పట్టణంలోని అన్ని వార్డుల్లో ఈ యొక్క 100 రోజుల కార్యాచరణ ప్రణాలికను ప్రజల్లోకి తీసుకెళ్తు శానిటేషన్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తు రానున్న వర్షాకాలంలో ఇంటి ఆవరణలో ఉండే చెత్త చెదారం పట్ల దోమలు క్రిమి కీటకాలు ఇంట్లో చేరి పట్టణ ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు అనారోగ్యం బారిన పడకుండ ఉండే విధంగా పట్టణ ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుంతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.



## అంకిత్తభావంతో సేవలు అందిస్తే మంచి గుర్తింపు

**జైనూర్ జూన్ 03 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ ఉద్యోగులు వెదువుల పట్ల అంకిత భావంతో పనిచేస్తే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని ఆసిఫాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటస్వామి అన్నారు. పదవి విరమణ పొందిన కెరమేరి మండల ఏ ఈ ఓ అఖిల్ కు మంగళవారం జైనూర్ మండల కేంద్రంలోని కేరళ గ్రామర్ పాఠశాలలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఈ ఓ అఖిల్ కు శాలువాక కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏ డి ఏ వెంకటస్వామి మాట్లాడుతూ, అఖిల్ వ్యవసాయ శాఖ కేరమేరి మండలంలో శాఖ పరంగా మంచి సేవలు అందించాలని కొనియాడారు. పదవి విరమణ పొందినందుకు రానున్న రోజుల్లో కుటుంబ సమేతంగా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకక్షిస్తు సన్మానం చేశారు . ఈ కార్యక్రమంలో సిర్పూర్ యు, లింగాపూర్, కేరామేరి మండలాల ఏ ఓ లు ఆనంద్, ఉగేందర్, సంజయ్, ఏటీఎం శ్రీనివాస్, ఏ ఈ ఓ లు శేఖ్ ఖలీల్, రాజేందర్ ,మధు శేఖర్, రాము, స్వేత ప్రభావతి ,మూడు మండలాల ఏ ఈ ఓ లు పాల్గొన్నారు.